సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
మంగళవారం 7 ఏప్రిల్ 2026

## అనంత టూర్ లో..చంద్రబాబు రాయల్ మురళి.

**అనంతపురం ఏప్రిల్ 6 సీమ వార్త.**

అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా, తాడిపత్రి నియోజకవర్గం, యాడికి మండలంలోని వేములపాడులో జలధార-నీటి భద్రత కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి మంత్రులు, పార్లమెంట్ సభ్యులు ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికిన అనంతపురం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి







# నీరు ఉంటేనే సంపద సృష్టి

- జలధారతో ప్రతీ ఎకరానికి నీరు
- జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్
- రాష్ట్రానికి వైసీపీ ద్రోహం చేసిందన్న ముఖ్యమంత్రి
- యాడికి వద్ద 'జలధార' సభ
- నీటి భద్రత..సాగునీటి సంఘాల బాధ్యత యాప్ ప్రారంభం
- నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం

**( అనంతపురం/ యాడికి, సీమవార్త):**

సంపదకు మూలం జలం.. ఈ జలమే మన బలం..ప్రతినీటిబొట్టు పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపదను సృష్టించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 'జలధార'తో రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేలా జలహారతి కార్యాచరణ చేపడదామని అన్నారు. అనంతపురం జిల్లా, యాడికిలో 'జలధార..నీటి భద్రత-సాగు నీటి సంఘాల బాధ్యత' అనే కార్యక్రమంలో పాల్గొని 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు. అనంతరం నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో రూపొందించిన యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....
మనం ఇక పరిగెత్తే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. - మిగతా 3లో







# సామాజిక అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు.



- ..... రాష్ట్ర గవర్నర్ ఎస్ .అబ్దుల్ నజీర్.
- ....అనంత జేఎన్టీయూలో ఘనంగా 15వ స్నాతకోత్సవ వేడుకలు.
- ....మిస్సైల్ ఉమెన్ ఆఫ్ ఇండియా టెస్సీ థామస్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం.
- ....74 మందికి డాక్టర్ రేట్లు 31 మందికి బంగారు పథకాలు
- .....స్నాతకోత్సవానికి 40 వేల మందికి పైగా విద్యార్థులకు వివిధ డిగ్రీలు ప్రధానం..

# జల భద్రత మన భవిష్యత్తు తరాలకు పూర్తి భద్రత.

- .....నియోజకవర్గంలో రూ.2కోట్ల 95 లక్షలతో భూగర్భ జలాల పెంపుకు ప్రత్యేక చర్యలు
- .....జలధార పథకం ద్వారా బీడుపల్లి క్రాస్ వద్ద వంక పనులను ప్రారంభించిన... పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,



# ఉరూరా ఎగిరిన కాషాయం జెండా.

... గోరంట్ల మండలంలో 4 పంచాయతీల్లో....మన ఊరు మన జెండా కార్యక్రమాలు.

...... ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

.... బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ అధ్వర్యంలో... గోరంట్ల, ఎగువ గంగంపల్లి, వానవోలు, పులేరు పంచాయతీ కేంద్రంలో జండా ఆవిష్కరణ.





గోరంట్ల ఏప్రిల్ 06 సీమ వార్త:

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గోరంట్ల మండలంలోని నాలుగు పంచాయతీ కేంద్రాల్లో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అటల్ బిహారీ వాజ్పేయి లాల్ కృష్ణ అద్వాని నేతృతంలో 1980 ఏప్రిల్ 6వ తేదీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించింది అదేవిధంగా భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సారథ్యంలో గత 12 సంవత్సరాలుగా దేశంలో భారతీయ జనతా పార్టీ అద్భుత విజయాలు సాధిస్తుంది..

మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి వీఎన్ మాధవ్ పిలుపు మేరకు శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మోహన్ శేఖర్ నాయకత్వంలో గోరంట్ల మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గంగంపల్లి వానవోలు, పూలేరు మరియు గోరంట్ల పట్టణంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ మేదర శ్రీనివాసులు జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు ముంతాజ్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజ్ యాదవ్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచలం యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాచర్ల హరీష్ మండల ప్రధాన కార్యదర్శి భజంత్రీ శంకర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సింగల్ విండ్ డైరెక్టర్ పూల గంగాధర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామాంజినమ్మ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి చంద్రారెడ్డి జెకె జగన్ ఈశ్వర్ రెడ్డి అశోక్ కాటేపల్లి నరేష్ తుకారం పూలేరు సురేష్ జయరాం నాయక్ చోండూరివారిపల్లి వెంకటేష్ రామచంద్ర రెడ్డి కుర్ర ఆంజనేయులు లక్ష్మీపతి వానవోలు బాలకృష్ణ,చంద్ర పూలేరు పంచాయతీ అధ్యక్షులు బుల్లెట్ సూరి ,తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో ఉషశ్రీ

-- ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం





సోమందేపల్లి ఏప్రిల్ 6 సీమ వార్త

మండల కేంద్రంలోని బాలాజీ నగర్ లో కాఫీ విత్ క్యాడర్ ను వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంను నిర్వహించారు. ఆమె నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాడని ఎల్లప్పుడూ ప్రజలకు మంచి చేసే ఆలోచన ఉన్న జననాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. నాడు జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు చేనేతల కోసం ఎంతో కృషిచేసి నేతన్నలకు ప్రతి ఒక్కరికి ప్రతి ఏడాది రూ "24 వేల అందించామన్నారు. అంతే కాక 50 సంవత్సరాలు దాటిన అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి ప్రతి నెల నూతన పెన్షన్ అమలు చేసిన ఏకైక నాయకుడు జగనన్న అని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా అన్యాయం చేశారన్నారని ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కన్వీ నర్ గజేంద్ర, గట్టు మంజునాథ, బాబు, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, దేవాంగం బండా శివప్రసాద్, గూడూరు రమేష్, గోవిందరెడ్డి, తుంగోడు నారాయణరెడ్డి, చంద్ర, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దె ఇళ్ళలలో ఉన్న చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అములు చేయాలి

-- ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం తహసిల్దార్ కు వినతి

సోమందేపల్లి ఏప్రిల్ 6 సీమ వార్త



మండల కేంద్రంలోని చేనేత కార్మికులు ఎక్కువ మంది ఇల్లు అద్దెకు తీసుకొని అందులో మగ్గాలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని అలాంటి వారికి కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని అదేవిధంగా సొంత ఇంటిలో మగ్గం నేస్తున్న విద్యుత్తు మీటరు తల్లిదండ్రుల పేరు మీద ఉంటే ఆ చేనేత కార్మికుడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకానికి అర్హుడు కాదు అని ఎవరైతే మగ్గం నేస్తున్నారో వారి పేరు మీద విద్యుత్తు మీటర్ ఉంటే వారు మాత్రమే (తల్లిదండ్రుల పేరు మీద విద్యుత్తు కనెక్షన్ ఉన్న అది ఆ కార్మికుల పేరున మార్చుకుంటే వారు ఈ పథకానికి అర్హత ఉంటుంది) అర్హులని విద్యుత్తు అధికారులు చెబుతున్నారని కావున బాడుగ ఇళ్లలో ఉన్న చేనేత కార్మికులకు వారికి కూడా 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయాలని అదేవిధంగా ఎవరైతే మగ్గం చేస్తున్నారో మగ్గం ఉన్న ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయాలని ఇదివరకే 100 యూనిట్ల ఉచిత విద్యుత్తు లబ్ధిదారులకు కూడా 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్తు లోకి ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి గ్రీవెన్స్ డే సందర్భంగా తహసిల్దార్ మారుతి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సత్యసాయి జిల్లా కమిటీ సభ్యులు శీలా నారాయణస్వామి,మండల కమిటీ సభ్యులు దాసరి సుధాకర్, బెస్త కిష్టప్ప, బాలంకృష్ణ,కురబ శ్రీనివాసులు, బాలం రామాంజనేయులు, పోతులయ్య, చేనేత కార్మికులు అంకేష్, ఆదినారాయణ పాల్గొన్నారు.

# మానసిక స్థితి సరిగా లేక మనస్తపం చెంది... మహిళ ఆత్మహత్య.

.... వివరాలు వెల్లడించిన సోమిందపల్లి ఎస్సై సుధాకర్ యాదవ్.

సోమందేపల్లి ఏప్రిల్ 6 సీమ వార్త.



మండల కేంద్రంలోని గుడిపల్లి గ్రామానికి చెందిన ఈడిగ ఆనందమ్మ ( 52 ) అనుమానాస్పద మరణం చెందిన ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపిన వివరాల మేరకు మృతురాలు గత కొన్నేళ్లుగా మానసిక అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. ఇటీవల దగ్గు మరియు ఆయాసంతో కూడా బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు ఇంటి వద్ద లేకపోవడంతో మృతురాలు ఇంటి నుండి బయటకు వెళ్లిపోయిందని అనంతరం గ్రామస్థుల ద్వారా సమాచారం అందడంతో పాపిరెడ్డిపల్లి గ్రామం పరిసర ప్రాంతంలో ఉన్న వ్యవసాయ బావిలో ఒక మహిళ మృతదేహం ఉన్నట్లు తెలిసిందని ఎస్ఐ పేర్కొన్నారు. సంబంధిత కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని పరిశీలించగా ఆమె ఈడిగ ఆనందమ్మ అని గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, మానసిక పరిస్థితి సరిగా లేకపోవడం, అనారోగ్య కారణాలతో జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానించబడుతుంది. ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రజలు ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే కుటుంబ సభ్యులు మరియు వైద్యుల సహాయం తీసుకోవాలని అలాగే అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించవలసిందిగా ఎస్ఐ విజ్ఞప్తి చేశారు

## పురం లో.... బిజెపి 47 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

.... పాల్గొన్నారు రాష్ట్ర నేత, తిరుపతి జిల్లా ఇన్చార్జి పిడి పార్థసారథి.



హిందూపురం ఏప్రిల్ 06 సీమ వార్త.

భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం హిందూపురం నగరం లక్ష్మీపురం శక్తి కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు తిరుపతి జిల్లా ఇంచార్జి పి డి పార్థసారథి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 ముంబాయి మహానగరంలో భారత రత్న దివంగత భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ అధ్యక్షులుగా ప్రారంభమైన పార్టీ ఈ నాలుగున్నర దశాబ్దాల కాలంలో 18 కోట్ల సభ్యత్వాలు కలిగి ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని కేంద్రంలో 5 సార్లు అధికార పీఠాన్ని అధిరోహించిందని మిత్ర పక్షాలతో కలసి దేశంలో 20 రాష్ట్రాలలో అధికార పగ్గాలు చేపట్టి ప్రజలకు సేవ చేస్తోందని తెలిపారు ప్రపంచ దేశాలలో ప్రస్తుతం 4 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనదేశం నిలిచిందని రాబోవు 2047 వంద సంవత్సరాల స్వతంత్ర భారతంలో మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుండేల వికసిత భారత లక్ష్యంగా గౌరవ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పని చేస్తున్నారని వారికి అండగా ఉండి వారి తెచ్చిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరేలా ప్రతి కార్యకర్త పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు లక్ష్మి నారాయణ,నాగేష్ బాబు, దివాకర్, రవి శంకర్,వెంకటరామిరెడ్డి ,సాయి తేజ , నరసింహులు,అనిల్, మంజునాథ్,కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఓ ఆర్ ఎస్ కార్నర్ ను ప్రారంభించిన తహసిల్దార్




సోమందేపల్లి ఏప్రిల్ 6 సీమ వార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు స్థానిక మండల రెవిన్యూ అధికారి కార్యాలయం వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు వైద్యాధికారి ఓంకార్ సూచనల ననుసరించి ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డే కు వచ్చే ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా నివారించే చర్యలలో భాగంగా తహసిల్దార్ మారుతి చేతుల మీదుగా ఓ ఆర్ ఎస్ కార్నర్ ను తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు రవీంద్ర,ఆశా కార్యకర్తలు నిరోషా,గంగరత్న చల్లాపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

## శిథిలావస్థలో కేతగానిచెరువు గ్రామ సచివాలయం

-- పెచ్చులు ఊడిపడుతున్న పైకప్పు

సోమందేపల్లి ఏప్రిల్ 6 సీమ వార్త



మండల కేంద్రంలోని కేతగానిచెరువు గ్రామ సచివాలయం శిథిలావస్థకు చేరుకుంది. ప్రభుత్వ సేవలు అందించే కీలక కేంద్రంగా ఉన్న ఈ భవనం నిర్లక్ష్యానికి గురై ప్రమాదకరంగా మారింది. సచివాలయం పైకప్పు నుండి పెచ్చులు ఊడి పడుతుండటం, గోడలు చిట్లిపోవడం, పైకప్పు బలహీనపడి కడ్డీలు కనబడుతుండంతో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజూ వివిధ పనుల కోసం సచివాలయానికి వచ్చే గ్రామస్థులు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే భవనాన్ని మరమ్మతులు చేయాలని లేదా కొత్త భవనం నిర్మించి ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలని గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. సమస్య తీవ్రతను గుర్తించి అధికారులు త్వరితగతిన స్పందించాలని కోరుతున్నారు.




## ఘనంగా కొల్లాపూర్ అమ్మ దేవత బ్రహ్మారథోత్సవం



**మడకశిర ఏప్రిల్ 6:** నియోజక వర్గంలోని రొల్ల మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్లాపూర్ అమ్మ దేవత బ్రహ్మ రథోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో అమ్మవారి ఉత్సవాలు జరపడం ఆనవాయితీ. దానిలోని భాగంగానే వారం రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు వైభవంగా నిర్వహిస్తారు. దీంతో సోమవారం అమ్మవారికి బ్రహ్మరథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయము నుండి రోడ్డు వరకు రథాన్ని భక్తులు నామస్మరణతో లాగారు. ఈ కార్యక్రమంలో కుంచితి ఒక్కరిగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కన్వీనర్ ఈరన్న, మార్కెట్ యాడ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, తెలుగు యువత నాయకుడు జిఎస్ యోగానంద్, నాగేంద్ర, మాజీ ఎంపీపీ కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు.




అనంతపురం, ఏప్రిల్ 6 సీమ వార్త

సామాజిక అవసరాలకు అనుగుణంగా పరిశోధన మరియు సాంకేతిక ఆవిష్కరణలు సుస్థిర అభివృద్ధి ముందుకు తీసుకెళ్లాగా బలమైన సామర్థ్యం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. సోమవారం అనంతపురం జేఎన్టీయూ ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరిగిన 15వ స్నాతకోత్సవా నికి గవర్నర్ ఛాన్సర్ హోదాలో మరియు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు శోభను చేకూర్చారు.

అంతకుముందు జేఎన్టీయూ గెస్ట్ హౌస్ వద్ద గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ మధు మూర్తి, వై స్ ఛాన్సర్ సుదర్శన్ రావు, రిజిస్ట్రారర్ కృష్ణయ్య, డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ డా. నాగప్రసాద్ నాయుడు తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఉపకులపతి హెచ్. సుదర్శన్ రావు అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ గారు మాట్లాడుతూ అత్యుత్తమైన విద్య అంటే కేవలం మనకు సమాచారాన్ని అందించేదే కాదని మన జీవితంలో సమస్త సృష్టిలో సామరస్యంగా ఉండేలా తీర్చిదిద్దేనని రవీంద్రనాథ్ ఠాకూర్ పలికిన మాటలు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ విస్తృమైనసంలీతమైన ఉన్నత విద్యాభివృద్ధి చేస్తోందని, మహిళల భాగస్వామ్యాన్ని పెంచి జాతీయ సగటు కంటే అధికంగా 36.5% స్థూల నమోదు నిష్పత్తి 10.93 స్థూల సూచికతో స్థిరమైన పురోగతిని ప్రతిబింబి స్తోందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా2020అమల్లో భారతదేశం ఉన్నత విద్య పరివర్తనాత్మక మార్పుకు నాంది పలికిందని ఇది విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ఉందని పేర్కొన్నారు.

అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక విస్తరణ మౌలిక సదుపాయాల ఆధునికరణ సమగ్ర ఆర్థిక పునరజీవనం దిశగా ముందుకు సాగుతోందని పునరుత్పాదక ఇంధనం ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆహార శుద్ధి వంటి రంగాలలో భారీ పెట్టుబడులు ఆకర్షిస్తూ మెరుగైన రహదారి నెట్వర్క్ అభివృద్ధి అంతర్గత జలమార్గాలు పోర్టుల ఆధారత అభివృద్ధి విమానాశ్రయాల విస్తరణ వంటి వాటికి పరిశ్రమ వాణిజ్యం కోసం ఒకస్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు గౌరవ రాష్ట్ర గవర్నర్ తెలిపారు. కేంద్రంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోది నాయకత్వంలోని ప్రభుత్వం భారతదేశంను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా సాంకేతిక రంగాన్ని అనేక విధాలుగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు.విశ్వ విద్యాలయంలోని

విద్యార్థులకు క్రమబద్ధమైన ఇంటర్నిప్ అవకాశాలను కల్పించడానికి మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సుల ద్వారా పరిశ్రమకు సంబంధించిన కోర్సులను అందించడానికి విశ్వవిద్యాలయం కృషి చేస్తుందని ఐఐటి మద్రాస్ ఫ్యాకల్టీ డైరెక్టర్ లతో సహా వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందంకుదుర్చుకున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని గవర్నర్ పేర్కొన్నారు. ఈసహకారంద్వారావిద్యార్థుల పారిశ్రామిక వాతావరణం భద్రత ప్రమాణాలునియంత్రణ చట్టాలునిత్యసమయకార్యాచరణ పద్ధతులపై విలువైన అవగాహన పొందుతార న్నారు. మీ జ్ఞానం మీకు మాత్రమే కాకుండా యావత్తు సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులు తమ జీవితంలో ముందుకుసాగాలని నిజాయితీ పట్టుదల కరుణ అనే విలువలతో సత్ప్రవర్తనాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. నిరంతరం నేర్చుకుంటూ నూతన ఆవిష్కరణలుచేస్తూవిద్యార్థులు చేపట్టే అన్ని పనుల్లోనూ శాశ్వత కోసం కృషి చేయాలి అన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం వారిని అన్ని విధాల ప్రోత్సహించాలన్నారు.

విద్యార్థులు పొందిన జ్ఞానం సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని మీరు సాధించిన విజయాలు మీరు చదువుకున్న విద్యాసంస్థకు గర్వకారణంగా నిలవాల న్నారు.

ఈరోజు అనంతపురంలో విద్యార్థులకు ఒక కలల పండుగగా స్నాతకోత్సవం జరుగుతున్న నేపథ్యంలో తాను పాల్గొనడం ఎంతో అదృష్టంగా, సంతోషంగా ఉందన్నారు.అనంతరం కొంతమంది ప్రతిభావంతులైన విద్యార్థులకుబంగారుపతకాలను, అలాగే పలువురికి పరిశోధకుల పీహెచ్డీ పట్టాలు ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ సుదర్శన్ రావు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం చిత్తూరు కడప కర్నూలు నెల్లూరు జిల్లాలోని సాంకేతిక ఔషధ కళాశాలలు జేఎన్టీయూ పరిధిలోకి వస్తాయని ఇంజనీరింగ్ ఫార్మసీ ఎంబీఏ ఎంసీఏ కళాశాలలు మొత్తం 130 దాకా ఉన్నాయన్నారు.

అన్ని కళాశాలలో కలిపి వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈరోజు బంగారు పథకాలు అలాగే విశ్వవిద్యాలయం దీని అనుబంధ కళాశాలలో బీటెక్ బి ఫార్మసీ ఎంటెక్ ఎం ఫార్మసీ ఎంసీఏ ఎంబీఏ ఫార్మసీ డి పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలు పీహెచ్డీ డాక్టర్ రేట్లు ప్రధానం చేయడం జరిగిందన్నారు.

ముఖ్యంగా సాంకేతిక విద్యలో అనంతపురం జేఎన్టీయూ జాతీయస్థాయిలో ప్రత్యేక స్థానం ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. సమాజానికి ఎంతోమంది శాస్త్రవేత్తలు ఇంజనీరింగ్ నిపుణులను అందించిన ఘనతఈవిశ్వవిద్యాలయానికి దక్కుతుందన్నారు. మరి ముఖ్యంగా ప్రముఖ అంతరిక్ష క్షిపని శాస్త్రవేత్త టెస్సీకు గౌరవ డాక్టరేట్ ప్రధానం గవర్నర్ చేతుల మీదుగా అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంతకు ముందు ప్రముఖ శాస్త్రవేత్త టెస్సీ థామస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇన్స్టిట్యూట్ మెడల్స్ పొందిన టాపర్లకు మరియు 20 25 లో పట్టభద్రులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. స్నాత కోసం అనేది పట్టుదలకు ఒక వేడుక అని క్రమశిక్షణకు ఒక నివాళి మరియు అపరిమితమైన అవకాశాలకు ఒక ముఖ ద్వారం అని ఇది సంవత్సరాల




తరబడి అంకిత భావం పట్టుదల మరియు అభ్యసనం పట్ల అంచంచలమైన నిబద్ధతకు నిదర్శనం అన్నారు. విద్యార్థులు దీనిని కార్యరూపం దాల్చి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.

తాను విద్యాప్రస్థానాన్ని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో ప్రారంభించి ఆ తర్వాత గైడెడ్ మిస్సెస్ లో ప్రత్యేకత సాధించి జేఎన్టీయూ హైదరాబాద్ నుండి మిస్సైల్స్ గైడెన్స్ లో పిహెచ్డి పట్టా పొందినట్లు తెలిపారు. డి ఆర్ డి ఓ లో నా వృత్తి జీవితం భారత దేశపు వ్యూహాత్మక క్షిపణి కార్యక్రమాలకు సాంకేతిక అభివృద్ధి తయారీ పరీక్ష వ్యవస్థ దృవీకరణ మరియు నిర్వహణ వంటి రంగాలలో పాలుపంచుకునే అవకాశం కలిగిందన్నారు. అంతేకాక అధునాతన రక్షణ పరిశోధనలో కీలక నాయకత్వం పాత్రలు పోషించే అవకాశాన్ని కల్పించిందన్నారు. అగ్ని ఒకటి నుండి అగ్ని ఐదు వరకు మనం స్వాలంబన సాధించి రక్షణ సామర్థ్యంతో భారతదేశాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టామని మన శాస్త్రవేత్తలు మరియు సాంకేతిక నిపుణుల నిరంతర కృషి దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న శక్తిగా మారుస్తున్నట్లు తెలిపారు. ఈ గర్వించదగిన సందర్భంలో నా హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. ప్రస్తుత విద్యార్థులు వృత్తి నిపుణులుగా ఆవిష్కర్తలుగా వివిధ రంగాలలో రాణించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంగణం వెలుపల మీకోసం ఎదురు చూస్తున్న అద్భుతమైన ప్రపంచానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ మాజీ మంత్రివర్యులు మరియు రాప్తాడు శాసన సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ,

మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి, వివిధ యూనివర్సిటీలకు కళాశాలకు చెందిన ఆయా యాజమాన్య ప్రతినిధులు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి ఎస్పీ సతీష్ కుమార్ ,చిత్తూరు ఏఎస్పీదేవదాస్,అనంతపురం డి ఎస్ పి శ్రీనివాస్ అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు , నార్పల తాసిల్దార్ శ్రీధర్ మూర్తి , అనంతపురం తాసిల్దార్ మోహన్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# జల భద్రత మన భవిష్యత్తు తరాలకు పూర్తి భద్రత.

**- నియోజకవర్గంలో రూ.2కోట్ల 95 లక్షలతో భూగర్భ జలాల పెంపుకు ప్రత్యేక చర్యలు .**

**- జలధార పథకం ద్వారా బీడుపల్లి క్రాస్ వద్ద వంక పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్**

పుట్టపర్తి ఏప్రిల్06 (సీమవార్త బ్యూరో) :-

జల భద్రత మన భవిష్యత్తు తరాలకు పూర్తి భద్రత అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి మండలంలోని బీడుపల్లి క్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలో ప్రవహిస్తున్న వంక పనులను సోమవారం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జలదార పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు పనులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా కాలువ పనుల వద్ద పూజలు నిర్వహించి జెసిబి ద్వారా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 2.95 కోట్లతో జలధార పథకం ద్వారా 64 పనులను గుర్తించి భూగర్భ జలాల పెంపు కార్యక్రమాన్ని రాష్ట్ర ఇరిగేషన్ ద్వారా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 193 చెరువులను నీటితో నింపే కార్యక్రమానికి రూ.800 కోట్లతో పనులు ప్రారంభించామని,తొలి విడతగా రూ.40 కోట్లు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరైనట్లు తెలిపారు. కరువు ప్రాంతమైన రాయలసీమను 30 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. ఇందులో ఇరిగేషన్ తో పాటు పండ్లతోటలు





డ్రిప్పు , స్ప్రింకర్లు డ్రోన్లు తదితర వ్యవసాయ పరికరాలను రాయితీతో అందించి ఉద్యాన హబ్ గా మార్చే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అంతేకాకుండా పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం మూడు మండలాలకు సమగ్ర త్రాగునీటి పథకం ద్వారా సుమారు 136 కోట్లతో ఈ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చడానికి సత్యసాయి బాబా ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో అతి త్వరలో పనులు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఓడి చెరువు నల్లమాడ అమడగూరు మండలాల్లో రామినేటి పథకానికి 110 కోట్లు నిధులతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ఒక ప్రణాళికతో ముందుకు పోతున్నామని పేర్కొన్నారు అందులో భాగంగానే అమడుగురు మండలంలో 5000 ఎకరాల్లో రిలయన్స్ సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి సుమారు 2000 మందికి పైగా ప్రత్యక్ష పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సోలార్ ప్రాజెక్టు కింద భూములు తీసుకున్న రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు చొప్పున ఆ సోలార్ ప్రాజెక్టు ద్వారా సంబంధిత రైతుకు డబ్బులు చెల్లించే ఏర్పాట్లు చేస్తామన్నారు. దేశంలోనే అత్యంత వర్షాభావం తక్కువ కలిగిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో పండ్లతోటల సాగుతో పాటు ఫ్రూట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఇతర వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సువర్ణ,పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,మండల తహసీల్దారు కళ్యాణ్ ,ఇరిగేషన్ ఈఈ గురుమూర్తి ,డిఈ గంగాధర్, ఇరిగేషన్ జేఈలు జమునాబాయి, సుధాకర్ రాజు, కూటమి పార్టీల నాయకులు శ్రీరాంనాయక్,మనోహర్ మాల,అంబులెన్స్ రమేష్, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఫ్లెక్సీల నిర్వహణపై అఖిలపక్ష నాయకుల సమావేశం.

**- మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య.**

ధర్మవరం ఏప్రియల్ 06, సీమ వార్త ;



ధర్మవరం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఫ్లెక్సీల నిర్వహణపై పట్టణంలోని రాజకీయ నాయకులకు, ఫ్లెక్సీ నిర్వాహకులకు, మేదర సంఘ నాయకులతో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, సీనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ధర్మవరం ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడైనా సరే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలంటే మున్సిపల్ కార్యాలయం ద్వారా అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన తర్వాత నిర్ణీత సమయం ముగిసిన వెంటనే మీరే స్వతహాగా ఫ్లెక్సీలను తొలగించుకోవాలని తెలిపారు. రోడ్డు డివైడర్ల మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వలన వాహనదారులకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పట్టణమునందు అనధికారికముగా కట్టిన ఫ్లెక్సీలను వెంటనే మీరే స్వతహాగా తొలగించుకోవలసినదిగా అన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**- సిఐటియు నాయకులు**



ధర్మవరం ఏప్రియల్ 06, సీమ వార్త ;

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు మేకలబాబు, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, రెగ్యులర్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, పుల్లన్న, మాట్లాడుతూ, మునిసిపల్ పారిశుధ్య విభాగానికి చెందిన అప్కాస్ కార్మికులకు మార్చి నెలకు సంబంధించిన జీతాన్ని ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, తల్లికి వందనంతో సహా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని, సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి,ప్రసాద్, పోకిరివెంకటేష్, సూరి, శీనా, రమేష్, చంద్ర, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం

టి సుండుపల్లి ఏప్రిల్ 6 సీమ వార్త



భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సుండుపల్లి బస్టాప్, పొలిమేరపల్లి, రాయవరం కూడలిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎస్.వి. రమణ గౌడ్ మాట్లాడుతూ, దేశ సేవ--అభివృద్ధి లక్ష్యంగా ప్రారంభమైన బీజేపీ నేడు కోట్లాది భారతీయుల ఆశయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. "సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" సిద్ధాంతంతో గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాజా, ఆచారి సుధాకర్, జనరల్ సెక్రటరీ నాగ శంకరయ్య, కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం.

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 06 సీమవార్త :






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ , తమిళనాడులో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో కృష్ణగిరి జిల్లా తల్లి నియోజకవర్గంలో ఎన్డీఏ మద్దతుతో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి డాక్టర్ నాగేష్ కుమార్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అన్న నగర్ నుంచి తాలూకా కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి తమ మద్దతును ప్రకటించారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం, ఎన్డీఏపై పెరుగుతున్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపించింది. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎన్డీఏకు ప్రజల్లో విస్తృత ఆదరణ లభిస్తోందని మంత్రి తెలిపారు., తమిళనాడులో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, బీజేపీ అభ్యర్థులకు లభిస్తున్న ఆదరణ ఆ మార్పుకు నిదర్శనమని పేర్కొన్నారు. డాక్టర్ నాగేష్ కుమార్ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వస్తున్నారని, ప్రతి కుటుంబానికి చేరువగా ఉండే అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానని హామీ ఇచ్చారు.భారీ జన సమూహం మధ్య నామినేషన్ దాఖలు కార్యక్రమం విజయవంతంగా పూర్తవడం, రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ బలాన్ని ప్రతిబింబించే కీలక ఘట్టంగా నిలిచింది అని తెలిపారు.

## ఘనంగా బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మన ఊరు-మన జెండా

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 06 సీమవార్త :



భారతీయ జనతా పార్టీ మంత్రి సత్య కుమార్ యాదవ్, సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు "మన ఊరు-మన జెండా" కార్యక్రమాన్ని ధర్మవరం రూరల్ పార్టీ ఆధ్వర్యంలో, ధర్మవరం బిజెపి రూరల్ పార్టీ అధ్యక్షుడు గొట్లూరు చంద్ర అధ్యక్షతన పోతుకుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు గారు, మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నియోజకవర్గ ఇంచార్జ్ ఖగ్గోలు హరీష్ బాబు గారు, జిల్లా కార్యదర్శి సాకే ఓబులేసులు గారు పాల్గొన్నారు. పార్టీ గొప్పతనాన్ని, పార్టీ కోసం అనేకమంది నాయకులు చేసిన త్యాగాలను కార్యకర్తలకు గుర్తుచేస్తూ, భారతదేశ అభివృద్ధి కోసం ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త కష్టపడి పని చేయాలని ధర్మవరం రూరల్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అంగజాల రాజు గారు, సాకే చంద్ర మహేష్ గారు, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ గారు, ధర్షినమాల ధనుంజయ, నేలకోట నందా నాయక్ మరియు కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మన ఊరు మన జెండా కార్యక్రమం



మడకశిర ఏప్రిల్ 6

భారతీయ జనతా పార్టీ మన ఊరు మన జెండా 47 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ఆగలి మండలం అగలి పంచాయితీ పార్టీ కార్యాలయము నందు సోమవారం మన ఊరి మన జెండా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం నందు సీనియర్ నాయకులు వీరచిక్కప్ప, మండల బిజెపి అధ్యక్షురాలు హెచ్ కె విక్టోరియా మహారాణి,దొడ్డే రంగయ్య గౌడ, దేవరాజు, అశోక్, ముకడంపల్లి రవీంద్ర, ఫ్రెండ్స్ టైలర్ మంజునాథ్, రంగప్ప తిమ్మన్న, చంద్రప్ప, హనుమంత రాయప్ప, కృష్ణప్ప, శోభ, మొదలగు వారు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టిడిపి నాయకులు కేశవ నాయుడు మృతి

- మృతదేహానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు,కార్యకర్తలు

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 06 సీమవార్త :



ధర్మవరం పట్టణానికి చెందిన టిడిపి నాయకులు నెట్టెం కేశవ నాయుడు (50) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు.నెట్టెం కేశవ నాయుడు స్వస్థలం తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలం సోమనపల్లి గ్రామానికి చెందినవారు కాగా 30 ఏళ్ల క్రితం ధర్మవరం పట్టణంలో శాంతినగర్ కు కుటుంబంతో వచ్చి ఇక్కడే స్థిరపడిపోయారు. బొలెరో వాహనం డ్రైవర్గా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడుగా పనిచేస్తూ వస్తున్నారు. గత నెల 31వ తేదీన తాడిపత్రి కి వెళ్లి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట వద్దకు రాగానే ద్విచక్ర వాహనం స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి కింద పడ్డారు. తీవ్ర గాయాలైన కేశవ నాయుడును హుటా హుటిన అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. మృతి చెందారు అన వార్త తెలియగానే కుటుంబ సభ్యులు బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతదేహాన్ని స్వగ్రామమైన సోమనపల్లికి తరలించారు. టిడిపి నాయకులు నంబూరి నాగరాజు తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు. కాగా మృతుడు కేశవ నాయుడుకి భార్య మహేశ్వరి, ఇద్దరు కుమారులు కిషోర్, కిరణ్ ను ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం అందజేత



అమరాపురం ఏప్రిల్ 6 సీమవార్త

మడకశిర నియోజకవర్గంలోని వైవిహాల్లి పంచాయతీ కోడిపల్లి ఎస్సీ కాలనీ అంబేద్కర్ యువక సంఘం సభ్యులు ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళాన్ని అందించాలని కూరగా రాష్ట్ర బీసీ విభాగపు వైకాపా ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు తన వంతు విరాళంగా 5000 రూపాయలు అందజేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను అంబేద్కర్ యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా సమన్వయకర్తఈరలక్కప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ వైకాపా అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీ నారాయణ గౌడ్,స్థానిక వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో రాజ్యాంగ చైతన్యానికి శ్రీకారం

- అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు నిధుల మంజూరు కోరుతూ వినతిపత్రం
- గ్రామస్థాయిలో అంబేద్కర్ ఆశయాలు -- అవగాహన కార్యక్రమాలు

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 06 సీమవార్త :



బత్తలపల్లి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గారికి భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని "రాజ్యాంగ అవగాహన మరియు సామాజిక చైతన్య కార్యక్రమం"గా మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించుటకు సంబంధించి ప్రజా సంఘాల వారు సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ వినతిపత్రంలో గ్రామ పంచాయతీలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన స్వయంప్రతిపత్తి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994లోని సెక్షన్ 45, 54, 75 ప్రకారం నిధుల వినియోగానికి ఉన్న చట్టబద్ధ హక్కులు, 15వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలు, అలాగే ప్రభుత్వ ఉత్తర్వులు (జి.ఓ.ఎంఎస్ నెం.31 మరియు 119) ప్రకారం ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయడం పూర్తిగా సముచితమని వివరించారు.మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి రూ.25,000/- నిధులు మంజూరు చేసి, వెంటనే మండల స్థాయి సర్క్యులర్ జారీ చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో రాజ్యాంగ హక్కులు, పౌర బాధ్యతలు, సామాజిక న్యాయం, సమానత్వం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వినతిపత్రాన్ని పరిశీలించిన వెంటనే ఎంపీడీఓ గారు గ్రామ పంచాయతీ సెక్రటరీలు తమకు వచ్చిన వినతులను పరిశీలించి, గ్రామ అవసరాల మేరకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి అవసరమైన స్టేజ్, సౌండ్ సిస్టమ్, బ్యానర్లు, అవగాహన సామాగ్రి తదితర ఏర్పాట్లను సమకూర్చుతామని కూడా తెలిపారు.ఈ సందర్భంగా యస్సీ జనసంగం రాష్ట్ర ఇంచార్జి మాల్యావంతం రాంప్రసాద్ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో రాజ్యాంగంపై అవగాహన లేకపోవడం వల్లే సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లడం ద్వారా సమానత్వం, న్యాయం, హక్కులపై చైతన్యం పెంపొందించవచ్చని, ఈ కార్యక్రమం ప్రతి పంచాయతీలో నిర్వహించడం సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.అలాగే టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉమ్మలా చంద్రశేఖర్ మాట్లాడుతూ, గతంలో "స్వచ్ఛ సంక్రాంతి" కార్యక్రమాల కోసం గ్రామ పంచాయతీ నిధులు వినియోగించిన దృష్టాంతాలు ఉన్నాయని తెలిపారు. అలాంటి సందర్భాల్లో నిధులను వినియోగించినట్లే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే రాజ్యాంగ అవగాహన కార్యక్రమాలకు కూడా సముచితంగా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

ధర్మవరం బీఎస్పీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు కేవలం ఉత్సవాలుగా కాకుండా రాజ్యాంగ అవగాహన కల్పించే కార్యక్రమాలుగా తప్పనిసరిగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పై అధికారుల అనుమతి వంటి కారణాలు చూపకుండా, చట్టబద్ధ అధికారాలను వినియోగించి తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో యస్సీ జనసంగం ధర్మవరం డివిజన్ ఇంచార్జి సంఘాల శ్రీనివాసులు, డీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, యస్సీ జనసంగం బాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో ఈ రాజ్యాంగ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చరు.

# జలధార -నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం.

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే నదుల అనుసంధానం .
- గొట్లూరులో జలధార-నీటి భద్రత-సాగునీటి సంఘాల సమీక్ష.
- ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్.

ధర్మవరం ఏప్రియల్ 06, సీమ వార్త;





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నదులు అనుసంధానం చేసి చూపించడం జరిగిందని, నియోజకవర్గ ప్రజలు వాగులు వంకలు, చెరువులు అనుసంధానం చేసుకోవాలని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గొట్లూరు లో జలధార-నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యతా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రధానిగా అటల్ బిహారీ వాజ్ పేయి ప్రధానిగా ఉన్న సమయంలో నదుల అనుసంధానం చేయాలని కలలు కన్నారని.. దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు సాధ్యం చేసి చూపించారని తెలిపారు. ధర్మవరం రూరల్ మండలం గొట్లూరు గ్రామంలో ఈ కార్యక్రమం వందల మంది రైతులు మధ్య ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల సభ్యులు, టిడిపి నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెరువు వద్ద వంద రోజుల నీటి ప్రణాళిక పై చర్చించారు. ఎక్కడో శ్రీశైలంలో ఉన్న కృష్ణా జలాలు ముదిగుబ్బ వరకు వస్తున్నాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి అన్నారు. ఆరోజు ప్రధానిగా ఉన్న అటల్ బిహారీ వాజ్ పెయ్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నదులన్నీ అనుసంధానం చేస్తే దేశంలో సాగునీటి సమస్యకు పరిష్కారం చూపించవచ్చని ఆలోచించారన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నదులు అనుసంధానాన్ని చేశారన్నారు. పోలవరం దగ్గర పట్టిసీమ కట్టి డెల్టా ప్రాంతానికి గోదావరి జలాలను అందించారన్నారు. దీని ద్వారా కృష్ణాజలాల్ని సంపూర్ణంగా మనం వాడుకునే అవకాశం కల్పించారన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలువిజయవంతమయ్యాయన్నారు. కృష్ణా జలాలు మన ప్రాంతానికి రావడానికి కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నారన్నారు. బిస్లరీ వాటర్ కంటే ఎక్కువగా ఇందుకు ఖర్చవుతోందన్నారు. కాబట్టి ఈ నీటిని జాగ్రత్తగావినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. వర్షపు నీరు కూడా అంతకంటే విలువైనదని.. ప్రతి నీటి బొట్టును భూమిలో ఇంకే విధంగా మనం చర్యలు తీసుకోవాలన్నారు. ఒక చెరువుకు నీరు రావాలంటే దానికి ఉన్న మార్గాలను అన్వేషించి మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. వంకలు, వాగులు, చెరువులను అనుసంధానం చేసుకుంటే నీటి నష్టం ఉండదన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఎక్కడికక్కడ నీటిని నిలుపుకోవడానికి వర్షపు నీటిని నిలుపుకోవడానికి మనం పనులు చేపట్టాలన్నారు. రానున్న పది రోజుల్లో చెరువుల అభివృద్ధికి ఏం చేయాలన్నది ప్రణాళిక రచించాలని.. ఆ తర్వాత 90 రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలన్నారు. మొత్తం వంద రోజుల ప్రణాళికతో వచ్చే వర్షాకాలం నాటికి మంచి ఫలితాలు ఉండే విధంగా చూసుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాలతో పాటు ప్రజలంతా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం ప్రజలకు ఉచిత కంటి వైద్య సేవలు

- ఈనెల 8 నుంచి 14 వ తారీకు వరకు ఉచిత కంటి పరీక్షలు
- ధర్మవరం ప్రజలకు స్వర్ణావకాశం -- ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 06 సీమవార్త :--



ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంక్షేమం పట్ల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు తన సేవా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి చొరవ, మార్గదర్శకత్వంలో సంస్కృతి సేవా సమితి సహకారంతో ప్రముఖ శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతోందని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ ఉచిత కంటి శిబిరం ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో 08-04-2026 నుండి 14-04-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్వహించబడనుందని మంత్రి కార్యాలయం తెలిపింది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను వారి దరిదాపుల్లోనే అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ఈ శిబిరంలో కంటి సంబంధిత పలు వ్యాధులకు సమగ్ర పరీక్షలు నిర్వహించబడతాయి. దృష్టి లోపాల నిర్ధారణ, కంటి వ్యాధుల గుర్తింపు, అవసరమైన వారికి తగిన చికిత్స అందించబడుతుంది. ముఖ్యంగా కంటి శుక్లం (క్యాటరాక్ట్) ఉన్న వారికి ఉచితంగా ఐ.ఓ.ఎల్ లెన్స్తో ఆధునిక పద్ధతిలో శస్త్రచికిత్సలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ శస్త్రచికిత్సలు 12-04-2026 నుండి 16-04-2026 వరకు నిర్వహించబడతాయని స్పష్టం చేశారు. అలాగే ఈ శిబిరంలో బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించబడతాయి. మైక్రోస్కోపిక్ స్మాల్ ఇన్సిజన్ విధానంతో సురక్షితమైన ఆపరేషన్లు చేసి, ఆపరేషన్ అనంతరం అవసరమైన మందులు, ఫాలోఅప్ సేవలు కూడా పూర్తిగా ఉచితంగా అందించబడతాయని మంత్రి కార్యాలయం వెల్లడించింది. పేద మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడినట్లు పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కంటి పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

## అనంతలో అరాఫత్ వివాహానికి... నారా లోకేష్ కి ఆహ్వానం.

అనంతపురం ఏప్రిల్ 6 సీమ వార్త.



ఉండవల్లిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కీర్తిశేషులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు కేఎం సైఫుల్ల మనవడు కీర్తిశేషులు కేఎం రహమతుల్లా కుమారుడు కేఎం అరాఫత్ వివాహనికి రావాలని ఆహ్వాన పత్రికని లోకేష్ బాబుగారికి అందజేయడమైనది ఈ నెల 27వ తారీఖున ఎం వవైఆర్ కళ్యాణమండపం లో జరుగు రిసెప్షన్ కు రావాలని ఆహ్వానం పలికారు అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కేఎం అర్షదుల్లా కేఎం అరాఫత్ కలిశారు

# కల్లూరు సర్వమత సూఫీ సాధువుల సమ్మేళనం





**- హిందూ ముస్లిం ల ఐక్యత తో నే దేశం అభివృద్ధి సాధ్యం**

**లేపాక్షి ఏప్రిల్ 6 సీమ వార్త:**

హజరత్ సయ్యద్ మహమ్మద్ యుసు పుల్లా షా కమాల్బాషా ఖాద్రి సద్గురువు దివ్య సమాధి హిందూ పురం కల్లూరులో సోమవారం సర్వమత సమ్మేళనం ఆధ్యాత్మిక గురువుల ఐక్యతా సమ్మేళనం ఘనంగా నిర్వహిం చారు. హజరత్ రఫీవుల్లా షా కమల్ పోషాఖాద్రి గురువు దర్గా పీఠాధిపతి, ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రతి సంవత్సరం కుల, మతాలకు, అతీ తంగా హిందూ ముస్లిశీ సోదరులు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా శ్రీ మహేశ్వరానంద స్వామీజీ ,హిందూ ముస్లింల ఐక్యత శ్రీపాద పాదరేణు (బూడిదగడ్డపల్లి)అశ్వర్థ నారాయణ స్వామి సమాజంలోని రుగ్మతలపై పిఠాపురం ఉమర్ అలీషాఆధాత్మిక పీఠం వారు హృద యాల కల్మషాలను తొలగించడం, రియాజ్ వుద్దీన్ షా రఫాయి గురువు, బీజాపూర్, హిందూ ముస్లిం సంప్రదా యాల సారూప్యత పై ప్రసంగించారు. ముఖ్య అతిథిగా అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత దేశ సుస్థిరత దేశ అభివృద్ధి తోనే భారత దేశం అగ్ర రాజ్యాలకు దీటుగా అఖండ భారత్ గా నిలబడాలంటే హిందూ ముస్లిం ల ఐక్యత తోనే సాధ్య మన్నారు. హిందూ ముస్లిం సిఖ్ ఇసాయిూ ఆపస్ మే భాయిూ భాయిూ హిందూ ముస్లిం ల ఐక్యత వర్ధిల్లాలి అని నినదిం చారు. ఈ కార్య క్రమంలో పుర ప్రముఖులు ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు సమాజం లో మతం పాత్రపై, ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ వీరయ్య, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ ఖాన్, రో చస్మాన్, చేనేత కార్మిక నాయకులు ఏసీ నాగరాజు, దౌలా సాహెబ్, ఆల్ ఇండియా నంద మూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు నంబూరి సతీష్, సింగిల్ విండో ప్రెసిడెంట్ లేపాక్షి నరసింహులు,ఎస్సీ కార్పొరేషన్ సభ్యురాలు రామాంజి నమ్మ, హిందూ ముస్లిం సూఫీ సాధువులు శాంతి సందేశాన్ని వినిపిం చారు. ఈ కార్యక్రమంలో హిందూ, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూల్యాంకణములో ఉపాధ్యాయులను ప్రోత్సహించాలి.

**పెనుకొండ ఏప్రిల్ 6 సీమ వార్త .**

రాష్ట్రంలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకన విధుల్లో చిన్నపాటి మార్కుల వ్యత్యాసాలకే తీవ్ర ఆర్థిక జరిమానాలు, సర్వీస్ పాయింట్ల కోతలు మరియు వార్షిక ఇంక్రిమెంట్ల నిలుపుదల వంటి కఠిన చర్యలు అమలు చేయనున్నట్లు స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు ఇచ్చిన మార్గదర్శకాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, తమ్మినాన చందనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అత్యంత బాధ్యతతో మూల్యాంకన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహించాల్సిన సమయంలో, స్వల్ప మానవీయ పొరపాట్లకే భారీ పెనాల్టీలు విధించడం ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని దెబ్బతీసే చర్యగా స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ భావిస్తోందన్నారు.



ముఖ్యంగా మార్కుల వ్యత్యాసం ఆధారంగా వేల రూపాయల జరిమానాలు విధించడం, సర్వీస్ పాయింట్ల కోత విధించడం, ఒక వార్షిక ఇంక్రిమెంట్ నిలిపివేయడం వంటి నిర్ణయాలు ఉపాధ్యాయులపై అనవసర ఒత్తిడిని పెంచుతున్నాయన్నారు. మూల్యాంకన ప్రక్రియ అనేది పూర్తిగా మానవీయ ప్రక్రియ కావున, కొన్ని సందర్భాల్లో స్వల్ప పొరపాట్లు సహజం. ఇటువంటి పరిస్థితుల్లో శిక్షాత్మక విధానాల కంటే మార్గనిర్దేశక విధానాలు అమలు చేయడం అవసరం. చిన్న మార్కుల వ్యత్యాసాలకు భారీ ఆర్థిక జరిమానాలు రద్దు చేయాలి. సర్వీస్ పాయింట్ల కోత మరియు ఇంక్రిమెంట్ నిలుపుదల వంటి కఠిన చర్యలను ఉపసంహరించాలి.

మూల్యాంకనంలో నాణ్యత పెంచేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడే విధంగా సానుకూల విధానాలు అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకు వెన్నెముకలాంటివారని వారిలో భయం కాకుండా నమ్మకం కలిగించే విధానాలే విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తాయని తెలియజేశారు.

# సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన ఐడిఈ బూట్ క్యాంప్







**- ముఖ్యఅతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**

**- నూతన నైపుణ్యాలపై అవగాహన కల్పించిన ఏఐసిటిఈ ఆఫీసర్ అభిషేక్ రంజన్**

**పుట్టపర్తి ఏప్రిల్06 (సీమవార్త బ్యూరో) :-**

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో 5 రోజుల పాటు నిర్వహించబడుతున్న ఇన్నోవేషన్ డిజైన్ మరియు ఎంటర్ప్రెనియర్ షిప్ బూట్ క్యాంపును కలెక్టర్ శ్యాంప్రసాద్, ఏఐసిటిఈ ఇన్నోవేషన్ ఆఫీసర్ అభిషేక్ రంజన్ ప్రారంభించారు. సోమవారం కేంద్ర విద్యా శాఖకు చెందిన మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరగనున్నది. ఈ బూట్ క్యాంపులో దేశవ్యాప్తంగా ఉన్న 10 రాష్ట్రాల నుంచి మొత్తం 259 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి విద్యార్థులు తమ ఇన్నోవేషన్ ప్రాజెక్టులతో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఈ బూట్ క్యాంప్ లు అనేది విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో దోహదపడతాయన్నారు. న్యూటన్ గురుత్వాకర్షణ శక్తిని కనుగొనడం, థామస్ అల్వా ఎడిసన్ బల్బును కనుగొనడానికి ఎన్నో రకాలుగా విఫలం చెందిన కూడా వారు నిరుత్సాహపడకుండా వేసిన అడుగే విజయం వైపు ముందుకు తీసుకెళ్లిందని అన్నారు. అదేవిధంగా ఒక సొంత కారు కూడా లేని వ్యక్తి ఉబర్ ని కనుగొనే విధంగా చేసింది. కాబట్టి అదేవిధంగా విద్యార్థులంతా కూడా నూతన ఆవిష్కరణల కోసం ఈ బూట్ క్యాంపును వేదికగా ఉపయోగించుకోవాలని కలెక్టరు సూచించారు. అదేవిధంగా అభిషేక్ రంజన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇన్నోవేషన్ గుడ్ క్యాంపులను దేశంలోనే 30 వేరు వేరు ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతోంది. రాష్ట్రంలోనే రెండవ కళాశాల గా ఎంపికైన సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ వర్క్ షాప్ నిర్వహించడం, అందులో శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఈ కళాశాల ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే యువతలో పారిశ్రామిక నైపుణ్యం అభివృద్ధి చేయడానికి ఇది ఎంతో దోహదపడుతుంది. యువత సొంత గ్రామాలకి పరిమితం కాకుండా దేశంలో ఎన్నో పారిశ్రామిక ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దడమే ప్రధానమంత్రి ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఏపీఎస్ఐడిసి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

**అనంతపురం ఏప్రిల్06 (సీమవార్త బ్యూరో) :-**



అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గం,యాడికి మండలంలోని వేములపాడులో జలధార-నీటి భద్రత కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ పుష్ప గుచ్చం అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఐడిసి కు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని చంద్రశేఖర్ తెలిపారు.

## వాడ వాడలా బీజేపీ జెండా రేపరేపలు .

**- బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు.**

**- 8వ వార్డులో ఘనంగా మన ఊరు -- మన జెండా ఘనంగా నిర్వహణ కార్యక్రమం.**

**ధర్మవరం ఏప్రియల్ 06, సీమ వార్త :**



భారతీయ జనతా పార్టీ స్థాపనకు 47 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ధర్మవరం పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో మన ఊరు -- మన జెండా కార్యక్రమాన్ని ధర్మవరం పట్టణంలోని 8వ వార్డు బీజేపీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 8వ వార్డు బీజేపీ నాయకులు జూటూరు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, భారతీయుని ప్రతి ఇంటిపై బీజేపీ జెండా ఎగరాలి... ప్రతి హృదయంలో బీజేపీ ఆలోచన నాటాలి అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశభక్తి, సేవా భావం, పారదర్శక పాలన అనే విలువలతో ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని ఆయన పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ 1980లో స్థాపించబడినప్పటి నుంచి దేశ రాజకీయాల్లో ఒక శక్తివంతమైన ప్రజా ఉద్యమంగా ఎదిగిందని హరీష్ బాబు పేర్కొన్నారు. కేవలం రెండు లోక్సభ స్థానాలతో ప్రారంభమైన ఈ పార్టీ, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. ఈ సందర్భంగా 8వ వార్డు బీజేపీ నాయకులు జూటూరు వెంకటేష్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశానికి సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. మన ఊరు -- మన జెండా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై బీజేపీ జెండా ఎగరడం ద్వారా ప్రజల్లో దేశభక్తి భావన పెంపొందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని, ప్రతి కుటుంబానికి బీజేపీ సిద్ధాంతాలు చేరేలా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేష్, 8వ వార్డు బిజెపి నాయకులు జూటూరు వెంకటేష్, ఎర్రజోడు లోకేష్, పామిశెట్టి శివశంకర్, లక్ష్మీనారాయణ, నారాయణ, రమణ, అశ్వత్ నారాయణ, పెద్ద లింగమయ్య, చిన్న లింగమయ్య, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారిలోనూ గ్యాస్ సమస్య: క్యూలో నిలిచిన 500కు పైగా ఎల్ పి జి ఆటోలు

**బళ్ళారి, ఏప్రిల్ 6 సీమవార్త:**




ఎల్ పి జి గ్యాస్ కొరత కారణంగా బళ్లారి నగరంలోని ఆటో డ్రైవర్లు తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. అనంతపురం రోడ్డులోని ఎల్ పి జి ఫిల్లింగ్ స్టేషన్ వద్ద సోమవారం నాడు 500కు పైగా ఆటోలు క్యూలో నిలిచి ఉండటం కనిపించింది. నగర చరిత్రలోనే ఇంత భారీ సంఖ్యలో ఆటోలు ఒకేసారి క్యూలో నిలబడటం ఇదే మొదటిసారి అని స్థానికులు పేర్కొన్నారు. బళ్లారిలో మొత్తం ఏడు ఎల్పిజి ఫిల్లింగ్ స్టేషన్లు ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం ఒక్క స్టేషన్ మాత్రమే పనిచేస్తుండటంతో ఈ సమస్య మరింత తీవ్రమైంది. గ్యాస్ సరఫరా కొరత కారణంగా, ఆటో డ్రైవర్లు ఉదయం నుంచే గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వస్తోంది. ఎల్పిజి నింపుకోవడానికి గంటలు తరబడి వేచి ఉండాల్సి రావడంతో డ్రైవర్ల దైనందిన ఆదాయంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ప్రయాణీకుల సేవలకు కూడా అంతరాయం ఏర్పడిందని, దీనివల్ల ప్రజలకు రవాణా సమస్యలు తలెత్తుతున్నాయని ఆటో డ్రైవర్లు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, మిగిలిన ఎల్పిజి ఫిల్లింగ్ స్టేషన్లను తిరిగి తెరిచేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు.

## కర్ణాటకలో క్యాన్సర్ విజృంభణ! సంవత్సరానికి 87 వేల కొత్త కేసులు -- డాక్టర్ దేవేశ్ ఎస్. బల్లాల్

**బళ్లారి, ఏప్రిల్ 6 సీమవార్త:** కర్ణాటకలో క్యాన్సర్ కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్న నేపథ్యంలో, అవగాహన, వ్యాధిని ముందుగానే గుర్తించడం, సమాజం ఐక్యంగా పోరాడటం చాలా అవసరమని క్యాన్సర్ వైద్య నిపుణులు హెచ్చరించారు.

ఆవరణలోని బళ్లారి పత్రికా భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మణిపాల్ ఆసుపత్రి, సర్జికల్ ఆంకాలజీ మరియు రోబోటిక్ సర్జరీ విభాగం కన్సల్టెంట్ డాక్టర్ దేవేశ్ ఎస్. బల్లాల్ మాట్లాడుతూ, రాష్ట్రంలో క్యాన్సర్ సమస్య తీవ్రతను వివరించారు.

2024 గణాంకాల ప్రకారం, కర్ణాటకలో ప్రతి సంవత్సరం సుమారు 87,855 కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, దాదాపు 26,516 మంది మరణిస్తున్నారని ఆయన తెలిపారు. వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం, ఆధునిక జీవనశైలి వల్ల కలిగే నిర్లక్ష్యం, సరైన ఆహారం తీసుకోకపోవడం, క్యాన్సర్ స్క్రీనింగ్ తక్కువగా జరగడం వంటివి ఈ సమస్యకు ప్రధాన కారణాలని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం, ఆరోగ్య సేవలు అందుబాటులో లేకపోవడం వంటివి పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో పొగాకు వాడకం ఒక ప్రధాన ప్రమాద కారకమని, మొత్తం క్యాన్సర్ కేసులలో సుమారు 25 శాతం నేరుగా పొగాకు వాడకంతో సంబంధం కలిగి ఉన్నాయని నిపుణులు హెచ్చరించారు. పొగాకు వాడకం వల్ల సుమారు 22,000 కేసులు సంభవిస్తున్నాయని ఆయన చెప్పారు. ఇది పొగాకు నియంత్రణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది.

క్యాన్సర్ కేసులలో లింగ వివక్ష కూడా గమనించదగ్గదిగా ఉంది. ఉత్తర కర్ణాటకలోని తృతీయ ఆరోగ్య కేంద్రాల నివేదికల ప్రకారం, క్యాన్సర్ రోగులలో సుమారు 60 శాతం మంది మహిళలే. ముఖ్యంగా 40 నుండి 59 ఏళ్ల మధ్య వయస్సు గల మహిళల్లో కేసులు ఎక్కువగా ఉన్నాయి. గ్రామీణ మహిళలు ఆర్థిక ఇబ్బందులు, సిగ్గు కారణంగా ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం, స్క్రీనింగ్ను ఆలస్యం చేయడం ఒక ప్రధాన సమస్య అన్నారు. పట్టణ ప్రాంతాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ రేటు 2.4 శాతంగా ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది కేవలం 1.8 శాతంగా మాత్రమే ఉందని, ఇది ఆరోగ్య సేవలలో ఉన్న అసమానతను స్పష్టం చేస్తుందని ఆయన అన్నారు. అయితే, ప్రభుత్వ 'గృహ ఆరోగ్య' పథకం కింద 2025 చివరి నాటికి 40 లక్షలకు పైగా గ్రామీణ ప్రజలకు ప్రధాన క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం ఒక ఆశాజనకమైన పరిణామమని ఆయన అన్నారు. "క్యాన్సర్ను తొలిదశలోనే గుర్తిస్తే కాపాడవచ్చు. ఆరోగ్య సేవలు కేవలం నగరాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు, ముఖ్యంగా మహిళలకు కూడా చేరాలి. వ్యాధి నిర్ధారణలో జాప్యం మనుగడ, జీవన నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతుంది," అని డాక్టర్ దేవేష్ బల్లాల్ తెలిపారు. రాష్ట్రంలో క్యాన్సర్ భారాన్ని తగ్గించడానికి క్యాన్సర్ స్క్రీనింగ్ను విస్తరించడం, పొగాకు నియంత్రణ చర్యలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రజలలో అవగాహన పెంచడం కీలకమని ఆయన అన్నారు. సమాజం, ప్రభుత్వం, వైద్య రంగం కలిసి పనిచేసినప్పుడే ఈ మహమ్మారిని నియంత్రించగలమని ఆయన వివరించారు.

